

RNI NO. TELTEL201876342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

నిజామాబాద్ కామారెడ్డి

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | శుక్రవారం | 09-08-2024 | పేజీలు : 03 | వెల ; 3.00


## వివింట్ ఫార్మా రూ. 400 కోట్ల పెట్టుబడి


### – తెలంగాణ జీనోమ్ వ్యాలీలో ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రం ఏర్పాటుకు సంసిద్ధత

హైదరాబాద్, ఆగస్ట్ 08 ( లోకంతీరు ) : తెలంగాణలో పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది.హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వివింట్ ఫార్మా కంపెనీ ముందుకొచ్చింది. రూ.400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీ దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని ప్రతినిధి బృందం వివింట్ ఫార్మా కంపెనీ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు.ప్రస్తుతం జీనోమ్ వ్యాలీలో వివింట్ ఫార్మా కంపెనీ ఆర్ అండ్ డీ కేంద్రం ఉంది. సుమారు రూ. 70 కోట్లతో నెలకొల్పిన ఈ సదుపాయాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా హైదరాబాద్ లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది.జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా ముందుకు రావటంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు.తెలంగాణలో అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని, జీనోమ్ వ్యాలీ ఔషధ కంపెనీలను తప్పకుండా ఆకర్షిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



### పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి

## బుద్ధదేవ్ భట్టాచార్య మృతి



హైదరాబాద్, ఆగస్ట్ 08 ( లోకంతీరు ) : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు బుద్ధదేవ్ భట్టాచార్య గారి మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సంతాపం వ్యక్తం చేశారు. బుద్ధదేవ్ గారు 11 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా, అయిదున్నర దశాబ్దాలు ప్రజా జీవితంలో బెంగాల్ కు సేవలు అందించారని, నీతినిజాయితీలకు నిలువుటద్దంగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు.బుద్ధదేవ్ భట్టాచార్య కుటుంబ సభ్యులు, సీపీఎం శ్రేణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుభూతి తెలియజేశారు.

## మన జాతీయ క్రీడలో మన జట్టు

### – పారిస్ ఒలింపిక్స్ 2024 లో ఉత్తమ ప్రదర్శన


హైదరాబాద్, ఆగస్ట్ 08 ( లోకంతీరు ) : పారిస్ ఒలింపిక్స్ 2024 లో ఉత్తమ ప్రదర్శనతో పతకం సాధించిన భారత హాకీ జట్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అభినందించారు. విశ్వవేదికపై "మన జాతీయ క్రీడలో మన జట్టు" విజయం సాధించడం గొప్ప అనుభూతిని ఇస్తోందని ఒక సందేశంలో సీఎం పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్ హాకీ ఈవెంట్ లో కాంస్య పతకం కోసం జరిగిన పోటీలో స్పెయిన్ పై భారత్ 1–2 తేడాతో విజయం సాధించింది.




## హైదరాబాద్ లో ఛార్లెస్ స్వాబ్ టెక్నాలజీ డెవెలప్‌మెంట్ సెంటర్

### – డల్లాస్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందంతో కంపెనీ ప్రతినిధుల చర్చలు

హైదరాబాద్, ఆగస్ట్ 08( లోకంతీరు ) : ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కంపెనీ హైదరాబాద్ లో టెక్నాలజీ డెవలప్?మెంట్? సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం




విశేషం.అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గారు, మంత్రి శ్రీధర్ బాబు గారితో ఛార్లెస్ స్వాబ్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు డెన్నిస్ హెూవార్డ్ గారు, రామ బొక్కా గారి సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు.హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛార్లెస్ స్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది.

## ప్రైవేట్ పాఠశాలల తీరు మారదా..?




### – తల్లిదండ్రుల ఆవేదన
### – ఆన్లైన్ అనుసంధానంతో నైనా పరిస్థితులు మారేనా..?

ఉమ్మడి జిల్లా ప్రతినిధి , ఆగస్టు 08 (లోకంతీరు) : ఉమ్మడి జిల్లాలలో హద్దు అదుపు లేకుండా కార్పొరేట్ స్కూల్ లకు ఏమాత్రం తగ్గని విధంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు 'లక్ష'ణంగా ఫీజు అధిక మొత్తంగా వసూలు చేస్తున్నాయి. మౌలిక వసతులు అంతంతే ఉన్న ఫీజుల్లో మాత్రం తగ్గడం లేదు ప్రత్యేక నైపుణ్యాల శిక్షణ పేరిట అదనపు రుసుములు వసూలు చేస్తున్నారు. క్రీడలు ఇతర వృత్తి విద్యా వికాసం ముసుగులో స్పెషల్ ట్రిబుల్ ఐటీ కోర్స్ పేరిట వేలాది ఫీజు, వేలాది రూపాయలను ఎంచక్కా అడిగేస్తున్నారు. దీన్ని యాక్టివిటీ ఫీజు కింద లెక్కేస్తున్నారు. ప్రవేశ రుసుముల పేరిట ప్రతి విద్యా సంవత్సరంలో కొత్త మోతను విద్యార్థుల నెత్తిన రుద్దుతు నిబంధనలకు విరుద్ధంగా వీటిని అమలు చేస్తున్నారు.విడతలవారీగా చెల్లించాల్సిన ఫీజులు ఏమాత్రం ఆలస్యమైన యూనిట్ పరీక్షల సమయంలోనూ తోటి విద్యార్థుల ముందే ప్రస్తావిస్తున్నారు. నాణ్యమైన విద్యా రూపంలో ఉజ్వల భవిష్యత్తును ఇవ్వాలని ఆరాటంతో చిరు ఉద్యోగులు ఆదాయం తక్కువ ఉన్నవారు పిల్లల్ని చేర్పిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడైనా ఫీజు చెల్లింపు ఆలస్యం అయితే చిన్నారులను అందరి ముందే ఫీజులు అడగడం పసి మనసులపై ప్రభావం చూపెడుతుంది? . ఇది గాక ఒక పాఠశాల మరో అడుగు ముందు కేసి ఫీజు చెల్లింపుల్లో జాప్యం జరిగినట్లయితే రెండు శాతం ఇంట్రెస్ట్ తో వసూలు చేస్తామని చెప్పడం విడ్డూరం. సామాన్య మధ్య తరగతి వర్గాల పిల్లలకు ప్రైవేటు

2లో

(పేజీ తరువాయి )

# ప్రైవేట్ పాఠశాలల తీరు మారదా..?




బడుల్లో చదువు మరింత ఖరీదువు తోంది సర్కార్ బడులను కాదని అక్కడ చేర్పించే పిల్లలకు చెల్లించే ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారుతున్నాయి.ఏ ఏటికాయేడు పెరుగుతున్న రుసుములతో ఆర్థిక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఉమ్మడి మండల వ్యాప్తంగా సుమారు చాలా ప్రైవేట్ బడుల్లో వేల మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. ప్రతి సంవత్సరం 10 శాతానికి మించిన ఫీజును పెంచరాదని ప్రభుత్వం సిఫారసు చేసింది కానీ చాలా విద్యాలయాల్లో ఆ విషయమే పట్టించుకోవడం లేదు.

**పర్యవేక్షణ పెంచితే మేలు**

ఎప్పటికప్పుడు ప్రైవేటు విద్యాలయాల స్థితిగతుల పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యమే కనిపిస్తోంది. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అడపాదడపా అందుతున్న అధికారులు చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండడం లేదు.దీంతో కొన్ని బడులు తమ పంథా వేరనే విధంగా వేలాది రూపాయల ను ప్రతి విద్యా సంవత్సరంలో పెంచుకుంటూ పోతున్నాయి ఏటా 10 శాతం నిబంధన ఎక్కడ అమలవ్వకపోగా 15 నుంచి 20 శాతం పెంచిన వాటి సంఖ్య ఎక్కువగానే ఉండటం గమనార్హం. మౌలిక వసతులు సహా ఇతర సౌకర్యాలు సరిగ్గా లేనిబడుల్లోనే అర లక్ష వరకు వసూలు చేస్తున్నారు. భవనాల హంగులు,ఇతర ఆర్భాటాలను చూపిస్తున్న వాటి చెంతన ట్యూషన్ ఫీజు, ఇతర ఫీజులు కలిపి అర లక్షకు పైగా రుసుమును ఒక్కో విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నాయి ప్రస్తుతం విద్యాశాఖ ఈ ఫీజుల విషయంలో ఆన్లైన్లో అనుసంధించాలని ప్రతిపాదన ఆచరణకు నోచుకుంటే చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులకు మేలు జరగనుంది. అందే విద్యకు తీసుకుంటున్న డబ్బులకు పొంతన కుదిరే వీలుంటుంది. ఈ దిశగా త్వరితగతిన చర్యలు కనిపించాలని ఆరాటం తల్లిదండ్రుల్లో కనిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించాలని పలు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# గల్ఫ్ ఏజెంట్ మోసం బాధితుడి ఫిర్యాదు

**కామారెడ్డి ప్రతినిధి , ఆగస్టు 8 (లోకంతీరు) :** గల్ఫ్ బాధితుడు గడ్డం మహేష్ (33) కులం మాదిగ, కూలి అక్కాపూర్ గ్రామం, జనవరి 2022 లో



బ్రతుకు తెరువు కొరకు విదేశాలకు వెళదామని తెలిసిన వ్యక్తుల ద్వారా ఏజెంట్ లక్ష్మణ్ మరియు దుర్గాప్రసాద్ లను సంప్రదించగా అట్టి వ్యక్తులు మలేషియా కి వీసా ఇస్తామని, అక్కడ రోజుకు 10 గంటల డ్యూటీ, ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ కంపెనీ నందు డ్యూటీ ఇస్తామని మహేష్ దగ్గర 1,20,000/- తీసుకొని వారు మహేష్ కి




టూరిస్ట్ వీసా ఇచ్చి 02/05/2022 మలేషియాకి పంపించినారు. మలేషియాలో మహేష్ ని లక్ష్మణ్ మరియు అమన్ అనే వ్యక్తులు రిసీవ్ చేసుకుని అక్కడ ఒక కంపెనీలో పనికి పెట్టించి రెండు నెలల 15 రోజులు పని చేసిన తర్వాత కూడా జీతం డబ్బులు ఇవ్వకుండా వేధిస్తుంటే మహేష్ మలేషియాలోని ఇండియాకి చెందిన ఇండియన్ మెంబర్స్ ఆఫ్ ఇండియా నీ ఆశ్రయించగా వారు 27/05/2023 మలేషియా నుండి ఇండియాకి మహేష్ ని తిరిగి పంపించినారు. కావున తనను మోసం చేసిన ఏజెంట్ లక్ష్మణ్ రాఘవపురం దుర్గాప్రసాద్ మరియు అమీన్ లపై చట్టరీత్యా చర్య తీసుకోవలననీ దరఖాస్తు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన స్థానిక ఎస్సై తెలపడం జరిగింది.

# బాలికపై లైంగిక దాడి

## - పొక్సో కేసులో నేరస్తునికి 7 సం. లు జైలు శిక్ష



**కామారెడ్డి జిల్లా,ఆగస్టు 08 (లోకంతీరు) :**బాలికపై లైంగిక దాడి పోక్సో కేసు లో నేరస్థుడైన గుడ్డేల రాములు అనే వ్యక్తికి 07 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు, 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం లింగంపేట మండలానికి చెందిన 08 ఏళ్ల బాలిక 2018 జులై 07 న పాఠశాల నుంచి ఇంటికి వచ్చి ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై లింగంపేట్ మండలం, శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన గుడ్డేల రాములు బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురైంది. తల్లితండ్రులు రోజువారీ కూలీ పనుల వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2018 జులై 08 న స్థానిక లింగంపేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు అయిందని 07 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారు. ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి సీఐ సుధాకర్, ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత సిఐ, రవీంద్ర నాయక్, ప్రస్తుత ఎస్ఐ చైతన్య రెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్ రావు, కానిస్టేబుల్ కిరణ్ గౌడ్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# తప్పు ఎవరిది...?

## దారి తప్పుతున్న యువత..!



**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 08 (లోకంతీరు) :**హొనేటి సమాజంలో యువత పెడదారిన పడుతుంది. దీనికి అనేక కారణాలు అని కూడా చెప్పవచ్చు అదేవిధంగా టెన్త్ క్లాస్ దాటడం లేదు.. సిగరేట్లు, మద్యానికి బానిసవుతున్నారు.. గంజాయికి అలవాటు పడి నేటి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇన్ స్టాలో తమ విచ్చలవిడితనంను ప్రదర్శిస్తున్నారు. మద్యం తాగుతూ, సిగరేట్లు తాగుతూ, మారణాయుధాలు ప్రదర్శిస్తూ,రీల్స్ చేయడం పారిపాటై పోయింది. చదువుకునే వయస్సులో చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలు నాశనం చేసుకుంటున్న నేటి యువత విషయంలో తమ పిల్లలపై పర్యవేక్షణ లోపం వహిస్తున్న తల్లిదండ్రులదా..? తప్పు, విద్యా బుద్ధులు నేర్పిస్తున్న గురువులదా..? లేక నడి రోడ్లపై బరితెగిస్తూ,ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని కంట్రోల్ చేయడంలో విఫలమవుతున్న పోలీస్ శాఖదా..? గల్లి గల్లిల్లో ప్రతి సందుల్లోకి ప్రవేశం చేసిన గంజాయి, డ్రగ్స్ నియంత్రణలో ప్రభుత్వానిదా..?

ఏది ఏమైన నేటి భావి భారత పౌరులు దారితప్పుతున్నారు.. తల్లిదండ్రలు పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. పిల్లలకు డబ్బు విలువ తెలియనివ్వకుండ అడిగిదల్ల కొనివ్వడం, గారాబం చేయడం, చూసి చూడనట్లు విడిచిపెట్టడంతో భౌవిష్యత్ లో జీవితంలో దేనికి పనికిరాకుండా పోయి ఒక సంఘ విద్రోహశక్తిగానో లేక చేయరాని పనులు చేసి జైలు జీవితం అనుభవించడమో .. జరుగుతుంది.తల్లిదండ్రులారా తస్మాత్ జాగ్రత్త మీ పిల్లలపై ఒక కన్ను వేసిపెట్టండి.దారి తప్పకుండ చూసుకొండి దారి తప్పక ముందే జాగ్రత్త పడితే మంచిది జరగాల్సింది జరిగిపోయాక బాధపడితే లాభం లేదు పోలీసులు కూడా ఒక స్థాయి వరకే ఊరుకుంటారు అతి చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. ఇటువంటి వాటిపై కాస్తా సిరియస్ గా ఉంటే యువత భౌవిష్యత్ ను కాపాడిన వారవుతారు..,! తల్లిదండ్రలను ఠాణాలకు పిలిపించి కౌన్సిలింగ్ లు కూడా ఇవ్వాలి. మైనర్లు కూడా ఎక్కువగా ఇలా చేస్తున్నారు కాబట్టి మొదట కేసులు అనే పదం కాకుండా కౌన్సిలింగ్ తో భయం పెట్టి వినకపోతే కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సూచన మాత్రమే

# తెలంగాణలో విద్యుత్ శాఖ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

## - హైదరాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్‌పై విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం



**హైదరాబాద్, ఆగస్ట్ 08 ( లోకంతీరు ) :** తెలంగాణలో విద్యుత్ శాఖ ఉద్యోగులకు రేవంత్ రెడ్డి సర్కార్ భారీ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రమోషన్లు, బదిలీల కోసం ఏళ్ల తరబడి వేచి చూస్తున్న ఉద్యోగులకు ఇక వేచి చూసే బాధ తప్పనుంది. ఈ మేరకు ఏకంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ ఉద్యోగుల ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే విద్యుత్ శాఖలో పదోన్నతులు, బదిలీలు చేపడతామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖలో గత 7, 8 ఏళ్లుగా ప్రమోషన్లు లేవని.. దీని వల్ల చాలా మంది విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు మానసిక ఒత్తిడికి

3లో

లోకంతీరు
RNI NO. TELTEL201876342
నిజామాబాద్ కామారెడ్డి
పేజి-3
నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | శుక్రవారం | 09-08-2024 | పేజీలు : 03 | వెల ; 3.00

(పేజీ తరువాయి )

## తెలంగాణలో విద్యుత్ శాఖ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



గురవుతున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చెప్పారు. హైదరాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్‌పై విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు తమ ప్రమోషన్లు, బదిలీల గురించిన విషయాన్ని భట్టి విక్రమార్క ముందు ఉంచారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం.. ఈ విషయం సంబంధింత అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని.. కచ్చితంగా విద్యుత్ శాఖ ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలపై చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- 582 పాయింట్ల నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్
- ఆర్బీఐ ప్రకటన సమయంలోనే కాసేపు లాభాల్లో కనిపించిన స్టాక్స్
- అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో మార్కెట్లు



**హైదరాబాద్, ఆగస్ట్ 08( లోకంతీరు ) :** స్టాక్ మార్కెట్లు నేడు నష్టాల్లో ముగిశాయి. ఆర్బీఐ వడ్డీ రేట్లను స్థిరంగా కొనసాగించడంతో ఉదయం లాభాల్లో కనిపించిన మార్కెట్లు... ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ 582 పాయింట్లు నష్టపోయి 78,886 పాయింట్ల వద్ద, నిఫ్టీ 180 పాయింట్లు పడిపోయి 24,117 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో భారత మార్కెట్లు ప్రారంభంలో మినహా రోజంతా నష్టాల్లోనే ఊగిసలాడాయి. ఆర్బీఐ రెపో రేటును స్థిరంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటన చేసిన సమయంలోనే కాసేపు లాభాల్లో కనిపించాయి. బీఎస్ఈలో మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అయితే బెంచ్ మార్క్ సెన్సెక్స్ కంటే వాటి క్షీణత తక్కువగానే ఉంది. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.44 శాతం క్షీణించగా, స్మాల్ క్యాప్ 0.16 శాతం పడిపోయింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ క్రితం సెషన్ కంటే దాదాపు రూ.3 లక్షల కోట్ల మేర తగ్గింది. ఈ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్న రూ.448.6 లక్షల కోట్లు ఉండగా, ఈ రోజు రూ.445.8 లక్షల కోట్లకు తగ్గింది. నిఫ్టీ 50లో 41 స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి. మైండ్ ట్రీ, గ్రాసీమ్, ఏషియన్ పేయింట్స్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్బీఐ లైఫ్ కంపెనీలు భారీ లాభాల్లో ముగిశాయి.

## మమ్మల్ని ఆదుకోండి...! గల్ఫ్ బాధితుల ఆవేదన...?

- మోసపోయిన గల్ఫ్ బాధితులు
- లోకంతీరు పత్రికకు చరవాణి ద్వారా విషయం వెలుగులోకి



**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 08 (లోకంతీరు) :** ఈ సంవత్సరంలో గత మూడు నెలలుగా రూమ్లోనే తిండి లేదు,నీళ్లు లేవు,రూమ్ లో కరెంట్ లేదు, కంపెనీ విస్సా మీద వచ్చాం ఇప్పటికి పని లేదు పైసా లేదు, లోకంతీరు పత్రికకు చరవాణి లో తెల్పిన బాధితులు.

**ఏజెంట్ మోసం చేశాడు...!**

ఏజెంట్ చేతిలో మోసపోయిన బాధితులు కామారెడ్డి నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల నుండి ముగ్గురు వ్యక్తులు ఓమాన్ దేశం వెళ్లారు. ఏజెంట్ మోసం చేయడం వల్ల మూడు నెలల నుండి ఎలాంటి పని లేకుండా తిండి తిప్పలు లేకుండా నీరు లేకుండా రూమ్ లో కరెంట్ లేదు ఏం లేదు అంటూ నానా అవస్థలు ప డుతున్నారు. ఈ విషయం బాధితులు ఎల్డి ప్రభాకర్, తిరుపతి,రాజు, గత మూడు నెలలు క్రితం మస్కట్ దేశం వెళ్ళినరు కానీ వారికి ఎలాంటి వర్క్ ఇవ్వలేదు రూంలోనే ఉ ంటున్నాం అని పత్రికను ఆశ్రయించి తమ ఆవేదన గోడును వెల్లడించారు. మీడియా మమ్మల్ని ఆదుకోవాలని వేడుకున్నారు. మీడియాకు మా బాధ వినండని వీడియో లో వల్ల బాధలు చెప్పుకున్నారు. ఎలాగ అయినా కొద్దిగా చొరవ చూపి మమ్మల్ని ఇంటికి వచ్చేటట్లు సహకరించాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు.

## ఆ బ్యాంకు ఖాతాలకు మినిమం బ్యాలెన్స్ అవసరం లేదు

**- నిర్మలా సీతారామన్**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 08 ( లోకంతీరు ) :**మినిమం బ్యాలెన్స్ ద్వారా ఖాతాదారుల నుంచి జరిమానా వసూలుపై రాజ్యసభలో చర్చజన్ ధన్, బేసిక్ సేవింగ్స్ ఖాతాల్లో మినిమం బ్యాలెన్స్ అవసరం లేదన్న ఆర్థికమంత్రి అయిదేళ్ల కాలంలో రూ.8,500 కోట్లు జరిమానాగా వసూలు చేసిన బ్యాంకులుజన్ ధన్ ఖాతాలతో పాటు బేసిక్ సేవింగ్స్ ఖాతాల్లో మినిమం బ్యాలెన్స్ ఉంచవలసిన అవసరం లేదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. తమ ఖాతాలలో మినిమం బ్యాలెన్స్ ఉంచని ఖాతాదారుల నుంచి బ్యాంకులు వేలాది కోట్ల రూపాయలు వసూలు చేశాయన్న అంశంపై రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... మినిమం బ్యాలెన్స్ లేకుంటే పెనాల్టీ వసూలు చేస్తున్నప్పటికీ... పై రెండు ఖాతాలకు మాత్రం మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి అయిదేళ్ల కాలంలో పీఎస్‌బీలు రూ.8,500 కోట్ల జరిమానాలు వసూలు చేసినట్లు లోక్ సభలో ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఇందులో 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే డిపాజిటర్ల నుంచి రూ.2,331 కోట్లు వసూలు చేసినట్లు చెప్పారు.

## ఈ నెల 15 నుండి ఆహ్వాన టోర్నమెంట్





**రామారెడ్డి, ప్రతినిధి,ఆగస్టు08 (లోకంతీరు) :** రామారెడ్డి మండల కేంద్రంలోనిమెగా హిందూ ఫూట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల తేది 15 నుండి ఆహ్వాన టోర్నమెంట్ నిర్వహించబడుతుంది. అని ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల క్లబ్స్ ఈ టోర్నీలో పాల్గొనగలరని మనవి చేశారు.

1) ముందుగా ఎంట్రీ ఫీజు 500/- చెల్లించాలి.
2) ఎంట్రీ ఫీజు తేది 12-08-2024 రోజు సాయంత్రం 5 గంటల లోపు చెల్లించాలి.
3) గడవు తేది లోపు ఎంట్రీ చెల్లించని క్లబ్స్ కు టోర్నీ లో ఎంట్రీ ఇవ్వబడదు.
4) ఓపెన్ అల్ విలేజెస్ , డిస్ట్రిక్స్ ఈ టోర్నీలో పాల్గొనవచ్చు

టోర్నమెంట్ నిర్వహించు ప్రదేశం జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ రామారెడ్డి గ్రామం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9848675213, 9912778443, ఎంట్రీ ఫీజ్ చెల్లించువారు ఫోన్ పే నెంబర్ దోమల శ్రీధర్ కు 9912778443 పంపించి ఎంట్రీ పాస్ పొందవలసి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## ఐదుగురు సీనియర్ పోలీసు అధికారులకు పదోన్నతులు..

**-ప్రభుత్వం ఉత్తర్వులు**




**హైదరాబాద్, ఆగస్ట్ 08 ( లోకంతీరు ) :** డీజీపీలుగా శివధర్ రెడ్డి, సౌమ్య మిశ్రా, షికా గోయల్, అభిలాష బిస్తి డీజీ క్యాడర్ లో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతి కుమారి తెలంగాణ పోలీస్ శాఖలో సీనియర్ అధికారులు పదోన్నతులు పొందారు. ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డీజీపీ, డీజీ హోదా లభించింది. అదనపు డీజీలుగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారులు శివధర్ రెడ్డి, సౌమ్య మిశ్రా, షికా గోయల్, అభిలాష బిస్తి లకు డీజీపీలుగా, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ప్రభుత్వం డీజీగా పదోన్నతి కల్పించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈరోజు (గురువారం) ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డితో పాటు సీఐడీ చీఫ్ షికా గోయల్, జైళ్ల శాఖ చీఫ్ సౌమ్య మిశ్రా, తెలంగాణ పోలీస్ అకాడమి డైరెక్టర్ అభిలాష బిస్తి అవే స్థానాల్లో కొనసాగుతారని ఆదేశాల్లో సీఎస్ పేర్కొన్నారు.

**లోకంతీరు**
పత్రిక యందు పని చేయుటకు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
Contact : 7780404865,9346893368